W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-10-2025





## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని గ్రామకమిటీలు వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో జరిగిన లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్యనాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.

03



## పల్లవికి జాతీయ అవార్డు

న్యూఢిల్లీ నగరంలోని విజ్ఞాన్ భవన్ వేదికపై ఖమ్మం జిల్లా ప్రతిభ కాంతులు విరజిమ్మాయి. రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాళ్లూరి పల్లవి దేశ వ్యాప్తంగా ప్రతిభ చాటుకుని జాతీయ స్థాయిలో గౌరవం అందుకుంది. శనివారం నాడు ప్రధాని నరేంద్రమోది చేతుల మీదుగా ఆమెకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్‌గా అవార్డు లభించింది.

03



## అభ్యర్థుల విజయమే లక్ష్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ఏకైక లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

02

ఖమ్మం బ్యూరో, మహా



# రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పే నిర్ణాయకం!

**తీర్పు మలుపు.. నేతల భవిష్యత్తు గాలిలో..**

- గ్రామాల్లో ఉత్కంఠ.. ఆశావాహుల ఊపిరి బిగపట్టు
- పాత రిజర్వేషన్లేనా?.. లేక కొత్త లెక్కలా?
- హైకోర్టు తీర్పు కోసం రాష్ట్ర వ్యాప్తంగా చూపులు

“ స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం ఇప్పటికే పల్లెపల్లెను వేడెక్కిస్తుండగా.. రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు కోసం అందరి చూపులు మెల్లగా బెంచ్‌పై నిలిచాయి. ఈ నెల 8న వెలువడే తీర్పు స్థానిక రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేయ గలదనే భావన గ్రామాల్లోనూ, పార్టీలలోనూ తీవ్ర చర్చనీయాంశమైంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా బరిలో దిగాలని ఉవ్విళ్లూరుతున్న ఆశావాహుల కలలు ఈ తీర్పు మీదే ఆధారపడి ఉన్నాయి. పాత రిజర్వేషన్లే కొనసాగితే కొందరికి ఊపిరి పీల్చుకున్నట్లయితే, కొత్త లెక్కలతో వస్తే మరోకొంతమందికి అవకాశాలు తలుపుతడతాయి. ఈ అనిశ్చితి కారణంగా గ్రామాల్లో రాజకీయ వాతావరణం ‘ఎదురుచూపు-ఉత్కంఠ’ల మిశ్రమంగా మారింది



08

## ఖమ్మంలో సిపిఐ చారిత్రక సభ

ఖమ్మంలో సి.పి.ఐ శతాబ్దిసంవత్సర ముగింపు ఉత్సవాల సందర్భంగా చారిత్రక సభ నిర్వహించ నున్నట్లు సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈసభ చారిత్రికసభఏర్పాట్లకు సంబంధించి ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు



08


## జోరు తగ్గని కోటమైసమ్మ జాతర

ఉసిరికాయలపల్లి కోటమైన మ్మ తల్లి జాతర మూడోవ రోజు శనివారం జోరుగా సాగుతుంది. జాతరకు జన తాకిడి విపరీతంగా పెరిగింది. రాత్రి సమయంలో జాతర చూడటానికి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలకు వేలాదిగా తరలి వస్తుండటంతో జాతర జనంతో కిక్కిరిసి పోతుంది.

# రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పే నిర్ణాయకం!

## తీర్పు మలుపు.. నేతల భవిష్యత్తు గాలిలో..

- గ్రామాల్లో ఉత్కంఠ.. ఆశావాహుల ఊపిరి బిగపట్టు
- పాత రిజర్వేషన్లేనా?.. లేక కొత్త లెక్కలా?
- హైకోర్టు తీర్పు కోసం రాష్ట్ర వ్యాప్తంగా చూపులు



**ఖమ్మం బ్యూరో, మహా:** లిస్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం ఇప్పటికే పల్లెప ల్లెను వేడెక్కిస్తుండగా.. రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు కోసం అందరి చూపులు మెల్లగా బెంచ్‌పై నిలిచాయి. ఈ నెల 8న వెలువడే తీర్పు స్థానిక రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేయగలదనే భావన గ్రామాల్లోనూ, పార్టీలలోనూ తీవ్ర చర్చనీయాంశమైంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా బరిలో దిగాలని ఉవ్విళ్లూరుతున్న ఆశావాహుల కలలు ఈ తీర్పు మీదే ఆధారపడి ఉన్నాయి. పాత రిజర్వేషన్లే కొనసాగితే కొందరికి ఊపిరి పీల్చుకున్న ట్లయితే, కొత్త లెక్కలతో వస్తే మరోకొం తమందికి అవకాశాలు తలుపుతడతాయి. ఈ అనిశ్చితి కారణంగా గ్రామాల్లో రాజకీయ వాతావరణం 'ఎదురు చూపు–ఉత్కంఠ'ల మిశ్రమంగా మారింది. హైకోర్టు రిజర్వేషన్ కేసులో వచ్చే తీర్పు స్థానిక సంస్థల ఎన్నికల దిశను నిర్ణయించబోతోంది. ఒకవైపు గ్రామాల్లో ఆశావాహులు గెలుపు కోసం జోరుమీద జోరు పెంచుతుండగా.. మ రోవైపు రిజర్వేషన్ లెక్కలు తారుమారవు తాయన్న ఆందోళనలో నేతలు నిద్రపో వట్లేదు. పాత రిజర్వేషన్లు అమల్లోకి వస్తే ఇప్పటికే బరిలోకి సిద్ధమైన వారు ఊపిరి పీల్చుకుంటారు. కానీ కొత్త లెక్కలతో మార్పులు చోటుచేసుకుంటే అనూహ్య పరిణామాలు తప్పవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### తలనొప్పిగా మారిన తీర్పు

ఇన్నేళ్లుగా ప్రజల్లో తిరిగి, డబ్బులు ఖర్చు పెట్టి, ఓటర్లతో మమేకమై ఉన్న కొందరు నేతలు ఈ అనిశ్చితి వలన 'అన్నీ వృథా అయ్యాయేమో'నన్న భయంతో తల్లడిల్లుతున్నారు. ఇప్పటికే కొందరు సైలెంట్‌గా వెనక్కు తగ్గగా, మరికొందరు "తీర్పు అనుకూలంగా వస్తేనే రంగంలోకి" అని లెక్కలు వేసుకుంటున్నారు.కేవలం అభ్యర్థులకే కాదు.. పార్టీలకూ ఈ తీర్పు తలనొప్పిగా మారింది. ప్రతి పార్టీ కూడా తమ అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని ప్రయత్నిస్తూనే, హైకోర్టు తీర్పు కోసం వేచి చూడక తప్పడం లేదు. కారణం ఏమిటంటే.. ఒకే నియోజకవర్గంలో రిజర్వేషన్ మారిపోతే ఆ ప్రాంతం మొత్తం అభ్యర్థుల జాబితా గజిబిజిగా మారిపోతుంది. ఫలితంగా చివరి నిమిషంలో టికెట్లు కేటాయించాల్సి రావడం పార్టీలకు భారం అవుతుంది.

### తీర్పు చుట్టూ చర్చలు...

గ్రామాల్లో కూడా తీర్పు చుట్టూ చర్చలు ముదురుతున్నాయి. "మన ఊరిలో ఏ కులానికి రిజర్వు పడుతుందో చూద్దాం.. తర్వాత ఎవరు పోటీ చేస్తారో తేలుతుంది" అనే చర్చలు ప్రతి చెరువు కట్టపైన, ప్రతి కూర్చోవటాలగూడెంలో వినిపిస్తున్నాయి. కొందరు నేతలు దసరా వేడుకల్ని సద్విని యోగం చేసుకుని ప్రజల దగ్గరగా తిరుగుతు న్నా.. రిజర్వేషన్ల అనిశ్చితి కారణంగా నిశ్శబ్దం గా ఉండిపోవాల్సి వస్తోందని పంచాయతీ పెద్దలు గుసగుసలాడుతున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, హైకోర్టు తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలను వారం రోజుల్లోనే ముందుకు జరిపించగలదు లేదా నెలల తరబడి వాయిదా వేయగలదు. తీర్పు తర్వాత కొత్త నోటిఫికేషన్ అవసరమా? పాతదే సరిపోతుందా? అన్న అంశాలు కూడా ప్రభుత్వానికి సవాలుగా మారబోతున్నాయి.

## వలస ఆదివాసి గ్రామం పెద్దిపల్లిలో.. మలేరియా, డెంగ్యూలపై వైద్య శిబిరం



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వలస ఆదివాసి గిరిజన గ్రామమైన పెద్దిపల్లిలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వంటి జ్వారాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గృహ సందర్శనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు రాంప్రసాద్, శైలజ, వెంకటమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి



**ఖమ్మం,మహా:** పత్తి, ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుసన్నద్ధతపై, కపాస్ కిసాన్ యాప్ పై శనివారం సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ఉందని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుతో పాటు 3 నుంచి 4 నెలల లోపు మిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

## గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**బూర్గంపహాడ్, మహా:** మారుమూల మండలాల ఆదివాసి గిరిజన గ్రా మాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలో ని మహిళలు ఎవరైనా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యే క శ్రద్ధ తీసుకొని వారికి ఐదు నెలలు నిండిన వారికి తప్పనిసరిగా టిప్పా స్కానింగ్ చేయించే విధంగా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ఎడిఎంహెచ్వో డాక్టర్ సైదులు పీహెచ్సీ డాక్టర్ల కు సూచించారు. శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు మోరం పల్లి బంజర పీహెచ్సీ ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును పీహెచ్సీలో నిర్వ హిస్తున్న రికార్డులను పరిశీలించారు.

## నిమజ్జన ఘాట్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, మహా:** దుర్గాదేవి విగ్రహాల నిమజ్జన వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోని కాల్వ వోడ్డు నిమజ్జన ఘాట్ ను సందర్శించి, పరిస్థితులను సమీక్షిస్తున్న అడిషనల్ డీసీపీ లాంఅర్డర్ ప్రసాద్ రావు... అదేవిదంగా నిమజ్జన ఏర్పాట్లు, బందోబస్తును పరిశీలించి, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పోలీసు పహారా పెంచి, సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను ప్రాంభించిన డీఎంఅండ్‌హెచ్‌ఓ



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో రితన్య ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి బి.కళావతి బాయ్ శనివారం ప్రారంభించారు. బ్లడ్ సెంటర్‌లో మిషనరీలు, ఇతర పరికరాలను పరిశీలించిన ఆమె నిర్వాహకులతో మాట్లాడారు. గతంలో ప్రమాదాల బారిన పడిన వారికి రక్తం అత్యవసరమైనదని, ఇప్పుడు వారితో పాటు తలసేమియా చిన్నారులకు రక్తం నిరంతరం అందించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రక్తదానం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రాక్తదాన ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

## నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**ఖమ్మం,మహా:** నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడి యో కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీక రణ, పోస్టల్ బ్యాలెట్, టీమ్ ల ఏర్పాటు, తది తర అంశాలపై మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యం




**ఖమ్మం, మహా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ఏకైక లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాలోత్ రాందాసు మాట్లాడుతూ "రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి. రైతుల రుణమాఫీ, రైతు బంధు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోంది. ఈ సంక్షేమ ఫలాలను ఇంటింటికి చాటి చెప్పి, కాంగ్రెస్ అభ్యర్థులను విజయం వైపు నడిపే బాధ్యత ప్రతి కార్యకర్తదే" అని పిలుపునిచ్చారు.

## సింగరేణి ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి



**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి అతి సమీపంగా ఉన్న జే.వి.యర్ ఓ.సి-2 ఉపరితల గనికి మట్టి త్రవ్వకాల పనిని నిర్వహిస్తున్న సుశీ హైటెక్ క్యాంపులో స్థానిక గ్రామస్తులకు 80శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోరు బాట పట్టారు.జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడాలని చిన్న సన్న కారు రైతులు తమ వ్యవసాయ పొలాలను తృణప్రాయంగా సింగరేణికి అప్పగించారని,పేద రైతుల భూములు సేకరించి పనులు ప్రారంభించిన సింగరేణి యాజమాన్యం రైతు త్యాగాన్ని విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దుస్సా వెంకటేశ్వర్లు,ఖలీల్,షరీఫ్, కరుణ తేజ,అలవాల కర్ణాకర్, సాయి శ్రీనివాస్,తెలగారపు అప్పారావు,ఫక్రుద్దీన్,అధిక సంఖ్యలో రేజర్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు

**కూసుమంచి, మహా:** ఇటీవల కూసుమంచి మండలం పాలేరు గ్రామం లో మిషన్ భగీరథ లో అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న చందన బోయిన గాంధీ, సంబంధిత యాజ మాన్యం సకాలంలో జీతాలు చెల్లించ కపోవడం వలన కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. శనివారం ఆయన కుటుంబాన్ని కూసుమంచి భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి తో కలిసి పార్టీ నాయకులు పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ ఆత్మహత్య కేవలం మిషన్ భగీరథ యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన వారి కుటుంబం అప్పుల ఊబిలో కూరకపోయి ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడటం వల్లన ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని కల్పించ వలసిందిగా ప్రార్థించడం జరిగినది.

# పల్లవికి జాతీయ అవార్డు

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఖమ్మం యువతి ప్రతిభ కిరీటం.
- విజ్ఞాన్ భవన్ వేదికపై మెరిసిన ఆరెంపుల పల్లవి



**ఖమ్మం బ్యూరో, మహా:** న్యూఢిల్లీ నగరంలోని విజ్ఞాన్ భవన్ వేదికపై ఖమ్మం జిల్లా ప్రతిభ కాంతులు విరజిమ్మాయి. రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాళ్లూరి పల్లవి దేశవ్యాప్తంగా ప్రతిభ చాటుకుని జాతీయ స్థాయిలో గౌరవం అందుకుంది. శనివారం నాడు ప్రధాని నరేంద్రమోది చేతుల మీదుగా ఆమెకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్‌గా అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి రంగంలో ప్రతిభ కనబరిచిన యువతను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన "కౌశల్ దీక్షాంత్ సమారోహం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోది స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగావకాశాల విస్తరణ కోసం "ప్రధానమంత్రి సేతు పథకాన్ని రూ.60,000 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను దేశమంతటినుండి ఎంపిక చేసి పురస్కారాలను ప్రధాని చేతుల మీదుగా అందజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో అగ్రస్థానం సాధించిన పల్లవి విజ్ఞాన్ భవన్ వేదికపై దేశ ప్రధానితో అవార్డు స్వీకరించడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమైంది. ఆమె అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా వచ్చిన ఈ అవార్డు తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజితకు అపార ఆనందాన్ని కలిగించింది. తమ కుమార్తె విజయంతో గర్వపడుతున్నామని, ఆమె భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని వారు తెలిపారు.

### విజయం స్ఫూర్తిదాయకం

దేశవ్యాప్తంగా యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేందుకు కేంద్రం తీసుకున్న ఈ చర్యల్లో భాగంగా పల్లవి సాధించిన విజయం ఇతరులకు స్ఫూర్తిదాయకం అవుతోంది. విజ్ఞాన్ భవన్ వేదికపై ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పల్లవికి మరపురాని ఘట్టం కాగా, ఆమె ప్రతిభ ఖమ్మం యువతలో కొత్త ఆశలు, ఉత్సాహం నింపింది.

## మద్దెల ఆధ్వర్యంలో ఓజి చిత్రం విజయోత్సవ సంబరాలు



**కొత్తగూడెం టౌన్, మహా:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రం సూపర్ హిట్ అయిన సందర్భంగా శనివారం స్థానిక పూర్ణ పిక్చర్ ప్యాలెస్‌లో మైటీ మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో ఓజి చిత్ర విజయోత్సవ కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ కోట్లాదిమంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్రవేసిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అత్యద్భుతమైన నటుడే కాకుండా మంచితనం మానవత్వం సేవా తత్పరతలు మూర్తీభవించిన విలువలు కలిగిన మహా మనిషి అని కొనియాడారు. సినీ రంగంలో ఆయన స్థానం సుస్థిరమైనదని అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా, నిజాయితీ నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడిగా పేద ప్రజలకు అవసరత ఉన్నవారికి తాను అందిస్తున్న విశిష్టమైన సేవలు చారిత్రాత్మకమైనవని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**కొత్తగూడెం టౌన్, మహా:** రానున్న జడ్పిటిసి ఎంపిటిసి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం క్లబ్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించాలని ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకొచ్చిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కమిటీల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు

**చింతకాని,మహా:** తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి సోమవారం అనగా 06-10-2025 న సాయంత్రం చింతకాని మెయిన్ సెంటర్ నందు జరగబోయే బహిరంగ సభలో చింతకాని కాంగ్రెస్ పెంట్యాల పుల్లయ్య మరియు వారి అనుచరులు చేరనున్నారు .ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, జిల్లా ఆత్మ కమిటీ అడ్వైజర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, పెంట్యాల పుల్లయ్య తదితరులు పరిశీలించారు.

# ఖమ్మంలో సిపిఐ చారిత్రక సభ

- నేడు సన్నాహక సమావేశం
- హాజరుకానున్న డి.రాజా
- బలానికనుగుణంగా స్థానిక సంస్థలలో పోటీ
- మీడియా సమావేశంలో బాగం హేమంతరావు




**ఖమ్మం, మహా:** ఖమ్మంలో సి.పి.ఐ శతాబ్దిసంవత్సర ముగింపు ఉత్సవాల సందర్భంగాచారిత్రక సభ నిర్వహించ ˇనున్నట్లు సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈసభ చారిత్రికసభఏర్పాట్లకు సంబంధించి ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఖమ్మం గిరిప్రసాద్భవన్లో జరిగిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడు తూ ప్రజా పోరాటాలు హక్కులు కోసం పోరడుతూ దేశ రాజకీయాలలో ఒక విశిష్టస్థానాన్ని సంపాధించుకున్న సి.పి.ఐ ఖమ్మం జిల్లాలో ముగింపు సభను 2025 డిసెంబర్ 26న నిర్వహించ ˇనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 5న జరిగే సన్నాహక సమావేశానికి సి.పి. ఐజాతీయ కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు, బినయి విశ్వం, కె.నారా యణ, అజీజ్పాషా, సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వం ˇరావు, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావుతోపాటు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక, పుదుచ్చేరి రాష్ట్రాల కార్యదర్శులు హాజరు కాను న్నారని హేమంతరావు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లో సి.పి.ఐ బలానికి అనుగుణంగా పోటీ చేయనున్నట్లు హేమంతరావు తెలిపారు. జిల్లాలో కలిసివచ్చే రాజకీయపార్టీలతో ఎన్నికల సర్దుబాటు ఉంటుందని ఆయన తెలిపారు. సి.పి.ఐ కి బలమైన గ్రామాలలో ఎట్టి పరిస్థితులలో పోటీ చేస్తామని హేమంతˇరావు తెలిపారు. బి.సి. రిజర్వేషన్లను సి.పి.ఐ స్వాగతిస్తున్న దని ఈ విషయంలో కొన్ని రాజకీయ పార్టీలు ద్వంద వైకరని అవలంభిస్తున్నా యని దీనిని సి.పి.ఐ నిరసిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక ˇలలో విజయం సాధించేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితిసభ్యులు ఏర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తిగోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.

### నాటి పోరాట ఘట్టాలుల నేటి యువతకు

భారత కమ్యూనిస్టుపార్టీ వందేళ్ళ సుదీర్ఘప్రస్తానంలో అనేక చారిత్రక ఘటాలున్నాయని నాటి పోరాట చారిత్రక ఘటాలను నేటి యువతరానికి తెలియజేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటంలోనూ, ఆ తరువాత భూపోరాటాలలోను సి.పి.ఐ కీలక భూమిక పోషించిం దన్నారు. వేల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టుపార్టీకి దక్కిందన్నారు. ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం రైతాంగ సమస్యపరిష్కారం కోసం పోరాడిందన్నారు. గ్రామ గ్రామాన శత సంవత్స సంబరాలు సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించి యువతను కార్యోన్ముకులను చేస్తామని, ఆదే సందర్భంలో రాజకీయ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని హేమంతరావు తెలిపారు.

# సిరిపురం సబ్స్టేషన్లో నూతన బ్రేకర్ ప్రారంభం



**మధిర,మహా:** మధిర మండలం సిరిపురం గ్రామం విద్యుత్ సబ్స్టేషన్లో సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో కొత్త బ్రేకర్ను ఏర్పాటు చేశారు. ఈ బ్రేకర్ను ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఇనుగుర్తి శ్రీనివాసచారి శనివారం ప్రారంభించారు. ఇప్పటివరకు ఒకే బ్రేకర్ ద్వారా సిరిపురం లిఫ్ట్తో పాటు కలకోట, బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతూ ఉండేది.

## ప్రజా సమస్య పరిష్కరించే వారినే గెలిపిద్దాం

**కారేపల్లి, మహా :** ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న వారికే స్థానిక ఎన్నికలలో పట్టం కట్టాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం కారేపల్లిలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అనునిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందన్నారు. గ్రామాల్లో ఆదర్శవంతమైన పాలన సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులతోనే సాధ్యమన్నారు. నీతిగా నిజాయితీగా పనిచేసే వారిని ప్రజలు ఆదరించి గెలిపించుకోవాలనికోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరపక పోవటంతో గ్రామాలలో అభివఅద్ధి కుంటుబడిరదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ వల్లభనేని మురళి, యనమనగండ్ల రవిబాబు, పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీజ.



**ముదిగొండ అక్టోబర్ 04 మహా:** మండల కేంద్రమైన ముదిగొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ శ్రీజ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా మండల ప్రజాపరిషత్ ఆవరణంతో పాటు,గదులను కలయ తిరిగి పరిశీలించి అధికారులతో ఆమె మాట్లాడారు. జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు. నామినేషన్ వేయటానికి వచ్చిన అభ్యర్థులతోపాటు,ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు తగు సూచనలు సలహాలు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్ స్వామి, కార్యాలయ సూపర్డెంట్ బండి భాస్కరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## దుండగుల కాల్పుల్లో విద్యార్థి మృతి

**ఖమ్మం, మహా:** హైదరాబాద్ ఎల్బీనగర్కు చెందిన దళిత విద్యార్థి చంద్రశేఖర్ అమెరికాలో దుండగుల కాల్పులకు బలైన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఉన్నత చదువుల కోసం ఇటీవల డల్లాస్కు వెళ్లిన చంద్రశేఖర్ శనివారం తెల్లవారుజామున కాల్పుల్లో దుర్మరణం చెందాడు. ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత విద్యతో స్థిరపడతానన్న ఆశయంతో అమెరికా వెళ్లిన విద్యార్థి ఇలాగే మరణించటం హృదయ విదారకమని అన్నారు.

## పాఠశాల వంట పాత్రలు అపహరణ



జూలూరుపాడు, అక్టోబర్ 04, (మహా): జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటకు ఉపయోగించే వంట పాత్రలు అపహరణకు గురైనట్లు పాఠశాల సిబ్బంది శనివారం గుర్తించారు. దసరా సెలవులు అనంతరం సోమవారం నుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతుండడంతో వంట కార్మికులు సామాగ్రిని శుభ్రం చేసుకొనుటకు శనివారం పాఠశాలకు వచ్చి చూడగా గది తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు వచ్చి పరిశీలించగా వంట సామాగ్రిని అపహరించినట్లు నిర్ధారించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

## బిఆర్ఎస్ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం



**జూలూరుపాడు, అక్టోబర్ 04, (మహా):** బిఆర్ఎస్ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం మండల కేంద్రంలోని ఎల్లంకి సత్యనారాయణ నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విభేదాలను పక్కనపెట్టి అందరూ సమిష్టిగా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారినే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను, యూరియా కష్టాలను గ్రామాలలో ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ నాయకులపై అసంతృప్తితో ఉన్న ప్రజలు తప్పకుండా బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లా, రెడ్డిబోయిన రాము, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, యదలపల్లి వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూక్యా సేవా, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, కొడెం సీతాకుమారి, పదిమళ్ళ రాంబాబు, తాళ్లూరి రామారావు, సాయిని హరీష్, భూక్యా చందు, దుగిన్ని అప్పారావు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు నివాళ్లు ఆర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి, మహా :** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతదేహాన్ని కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళ్లు ఆర్పించారు. కామేపల్లి మండలం పాతలింగాలకు చెందిన రాంరెడ్డి కుటుంబానికి కారేపల్లి మండలంలో బలమైన అనుచర వర్గం ఉంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న పాత కమలాపురం, చీమ్లాతండా, కొత్తకమలాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో రైతు బంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను, నాయకులు వడ్డే అనంతరామయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, తేజావత్ బాబురావు, కొత్త అచ్చయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను మోసం చేస్తున్న కాంగ్రెస్



**కారేపల్లి, మహా:** రాష్ట్రంలోని విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోగిస్తుందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ విమర్శించారు. శనివారం కారేపల్లిలో జరిగిన పీడీఎస్‌యూ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీజు రీయింబర్స్మెంట్, ఉపకారవేతనాలు విడుదల చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు. దీంతో కళాశాల యాజమాన్యాలు మరోసారి ఈనెల 6వ తేది నుండి బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. విద్యపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి పీజు రియాంబర్స్‌మెంట్, ఉపకారవేతనాలు బకాయిలు నిదర్శనంగా కనిపిస్తున్నాయన్నారు. విద్యా సమస్యలు వెంటనేపరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు మండల అధ్యక్షుడు సంజయ్, నాయకులు కిషోర్, కోటేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లవికి జాతీయ అవార్డు - నెల్లూరి అభినందన



**ఖమ్మం, మహా:** పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన యువతి తాళ్లూరి పల్లవి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అభినందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచిన పల్లవి, న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతీయ అవార్డు స్వీకరించింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు ఓ ప్రకటనలో మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన పల్లవి దేశ స్థాయిలో ఇంత గొప్ప గుర్తింపు పొందడం స్థానిక యువతకు ప్రేరణ కలిగించే విశేష ఘనత" అని పేర్కొన్నారు. పల్లవిని మాత్రమే కాకుండా, ఆమె విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత దంపతులను కూడా ఆయన అభినందించారు.

## వధువరులను ఆశీర్వదించిన సీపీఎం నేతలు

**కారేపల్లి, మహా :** ఇల్లందు మండల కార్యాలయంలో పని చేస్తున్న బందల బాలరాజు-సుదీక్ష వివాహం కారేపల్లిలో శనివారం జరిగింది. ఈవివాహానికి సీపీఐ(ఎం) నేతలు హాజరై నూతనవధువరులను ఆశీర్వదించారు. కారేపల్లికి చెందిన బాలరాజు గతంలో వీఆర్ఏ గా పని చేసి వీఆర్ఏ ఆసోసియేషన్ జిల్లాసహాయకార్యదర్శిగా పని చేశారు. బాలరాజు వివాహానికి సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, అమరనేని కృష్ణ, తలారి దేవప్రకాశ్, గుర్రం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ సంతోష్, తొగరు శ్రీను, టీఆర్ఎస్ నాయకులు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# జోరు తగ్గని కోటమైసమ్మ జాతర

### మూడోవ రోజు అదే తాకిడి

### వర్షంతో ఇబ్బంది పడ్డ దుకాణదారులు

**కారేపల్లి, మహా :** ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతర మూడోవ రోజు శనివారం జోరుగా సాగుతుంది. జాతరకు జన తాకిడి విపరీతంగా పెరిగింది. రాత్రి సమయంలో జాతర చూడటానికి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలకు వేలాదిగా తరలి వస్తుండటంతో జాతర జనంతో కిక్కిరిసి పోతుంది. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బ్బెరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు రేయం బవళ్లు బందోబస్తు నిర్వహిస్తూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కుండా చూస్తున్నారు. వాహనాలను కోటమై సమ్మ ఆర్చీ వద్దనే నిలిపివేసి ట్రాఫిక్‌ను నియంత్రణలో ఉంచారు. వినోధ సాధనాలపై ఎక్కి విహరించటానికి జనం ఎగబడ్డారు. వర్షంతో జాతరలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు ఇబ్బం దులు పడ్డారు. జాతరలో తాత్కాలి కంగా పరదాలు కట్టి చిరువ్యాపారులు వస్తువులు అమ్మకాలు సాగిస్తున్నారు. వర్షంతో దుకాణంలో వస్తువులు తడిసి పోకుండా కాపాడటానికి అవస్థలు పడ్డారు.

## రేషన్ షాపును తనిఖీ చేసిన డీఎస్‌వో

**కారేపల్లి, మహా :** కారేపల్లిలోని రేషన్ షాపులను శనివారం జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ తనిఖీ చేశారు. కారేపల్లి-1,2 షాపులను తనిఖీ చేసిన డీఎస్‌వో స్టాక్ ను, రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీఎస్‌వో రేషన్ డీలర్లకు సూచనలు చేశారు. లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం పంపిణి చేయాలన్నారు. స్టాక్ బోర్డు, షాపు సమయాపాలన వేళలు ప్రదర్శించాలని ఆదేశించారు. నెలవారి నిల్వల రిపోర్టును తహసీల్దార్ కార్యాలయంలో అందిచాలన్నారు. డీఎస్‌వో వెంట సివిల్ సప్లై ఆర్ఐ వీరయ్య రేషన్ డీలర్ మతీన్ తదితరులు ఉన్నారు.

## మణుగూరులో అఖిల పక్ష పార్టీ సమావేశం



**మణుగూరు, మహా:** మణుగూరు మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుని శనివారం ఎంపీడీవో, సహాయ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఏ నరేష్ ల ఆధ్వర్యంలో అఖిలపార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో అనుసరించవలసిన మార్గదర్శకాలు, ఎన్నికల నియమాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలు, నామినేషన్ విధానం, పోలింగ్ ఏర్పాట్లు, ఎన్నికల ఖర్చుల పరిమితులు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎలాంటి ఉల్లంఘనలకూ తావు ఇవ్వకూడదని హెచ్చరించారు. ప్రచారం, సమావేశాలు, ప్రభుత్వ వనరుల వినియోగం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలపై పర్యవేక్షణ కఠినంగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ రిటర్నింగ్ ఆఫీసర్ స్వర్ణలత లెనీనా, డబ్యూడబ్యూఓ నాగబాబు, ఎంపీటీసీ రిటర్నింగ్ ఆఫీసర్లు, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.